నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శుక్రవారం
19 ఏప్రిల్
2024
పేజీలు 8

గుంటూరు
పల్నాడు

# పసుపు రంగేసుకున్న నరసరావుపేట

## పండగలగా డాక్టర్ చదలవాడ, లావు శ్రీకృష్ణదేవరాయలు నామినేషన్లు దాఖలు





నరసరావుపేట మేజర్ న్యూస్

నరసరావుపేట పట్టణానికి పసుపు రంగేసారా అన్నట్లుగా మారింది. గురువారం టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి కూటమి నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు నామినేషన్లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి కూటమి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. వేల సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు . డాక్టర్ చదలవాడకు జై అంటూ నినాదాలు చేశారు. ప్రధాన వీధుల్లో కాకుండా పురవీధుల్లో కూడా ర్యాలీలు నిర్వహించారు. దాంతో పట్టణము పసుపు రంగు వేసిందా అన్నట్లుగా మారింది. పార్టీ కార్యాలయంలో ఉదయం వేద పండితుల ఆశీర్వచనాలు, ఇతర మత పెద్దల ప్రార్ధనలు చేపట్టారు. అనంతరం మల్లమ్మ సెంటర్, శివుడి బొమ్మ సెంటర్ మీదుగా ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్నారు. వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తల ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి మిగతా 2వ పేజీలో





## జాతరను తలపించిన
# నారా లోకేష్ నామినేషన్ ర్యాలీ

- తండ్రి బాటలోనే యువనేత నారా లోకేష్ నామినేషన్
- లోకేష్ తరపున నామినేషన్ వేసిన కూటమి నేతలు
- 2సెట్లు దాఖలు చేసిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నేతలు

మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి కూటమి అభ్యర్థి నారా లోకేష్ నామినేషన్ కార్యక్రమం వేలాది కార్యకర్తల కేరింతల నడుమ గురువారం మంగళగిరిలో ఉత్సాహంగా సాగింది. నామినేషన్ దాఖలులో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు సాంప్రదాయాన్ని లోకేష్ కొనసాగించారు. యువనేత లోకేష్ తరపున మిగతా 2వ పేజీలో



# టీడీపీ దుర్మార్గాలన్నీ ప్రజలకు తెలుసు



- టీడీపీకి మరోసారి ప్రజలు ఓటుతో వేటు వేయడం ఖాయం
- జగనన్న పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

టీడీపీ అధికారంలో ఉండగా.. ఎన్ని దౌర్జన్యాలు చేసిందో, ఎన్ని అక్రమాలకు పాల్పడిందో ప్రజలందరికీ తెలుసని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. గుంటూరు నగరంలోని 18, 52 డివిజన్లలో గురువారం మనతో మన రజినమ్మ కార్యక్రమంలో ఆమె మిగతా 2వ పేజీలో

## పసుపు రంగేసుకున్న నరసరావుపేట

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నానంటూ అందరికీ మాటిచ్చి చదలవాడ అరవింద బాబు నామినేషన్ దాఖలు చేశారు. నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా మార్చి,రాష్ట్రానికి అభివృద్ధిలో దిక్సూచిగా చూపిస్తానని కార్యకర్తలకు మాటిచ్చారు. అనంతరం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన వైసీపీ కార్యకర్తలు డాక్టర్ చదలవాడ అరవింద బాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. గత పది సంవత్సరాలుగా జగన్ రెడ్డికి తోడుగా నిలిచినా... నియోజకవర్గం అభివృద్ధి అంతంత మాత్రమేనంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల మధ్య నిలుస్తూ... ప్రజల మనిషిగా పని చేసే చదలవాడ అరవింద బాబును గెలిపించుకుంటామని,చదలవాడ లాంటి వ్యక్తి ఎమ్మెల్యేగా ఉన్నపుడు మాత్రమే మన బతుకులు మారుతాయని వారు పేర్కొన్నారు. టీడీపీ యువనేత డాక్టర్ చదలవాడ ఆదిత్య ఆధ్వర్యంలో గుర్రపు ర్యాలీ, మోటార్ బైకు ర్యాలీ నిర్వహించారు. అనతరం కార్యకర్తలకు,ప్రజలకు అభివాదం చేసి, వారి సమస్య పరిష్కారమే లక్ష్యంగా ఈ నామినేషన్ వేస్తున్నానని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేసి ప్రజాజీవితంలో సరికొత్త అద్యాయానికి శ్రీకారం చుడతానని నామినేషన్ సందర్భంగా అరవింద బాబు అన్నారు. అనంతరం నామినేషన్ పత్రాలను అధికారులకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వేములపల్లి వెంకట నరసయ్య,కపిలవాయి విజయ్ కుమార్, డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, నల్లపాటి రాము, మన్నవ మోహన్ కృష్ణ, వేల్పుల సింహాద్రి యాదవ్, గోనుగుంట్ల కోటేశ్వరరావు, అట్లా చిన్న వెంకటరెడ్డి, షేక్ మీరావాలి, కొట్ట కిరణ్, వల్లెపు నాగేశ్వరరావు, పులుకురి జగ్గయ్య, బండారుపల్లి విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ దుర్మార్గాలన్నీ ప్రజలకు తెలుసు

(మొదటి పేజీ తరువాయి)



పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గడపగడపకూ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అడుగడుగనా ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో తాము పొందిన లబ్ధిని ప్రజలు పదే పదే మంత్రి వద్ద ప్రస్తావిస్తూ ఆనందం వ్యక్తంచేశారు. తమ ఓటు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకే అంటూ అడుగడుగునా ప్రజలు స్పష్టం చేస్తూ కనిపించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ ఐదేళ్లలో రెండున్నర లక్షల కోట్ల సంక్షేమం ప్రజలకు నేరుగా అందిందని చెప్పారు. లక్ష కోట్లకు పైగా పారిశ్రామిక పెట్టుబడులు ఆచరణ రూపం దాల్చాయని తెలిపారు. రాష్ట్రంలో గతమెన్నడూ ఎరుగనంత అభివృద్ధి ఈ ఐదేళ్లలోనే జరిగిందని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో రంగరించి సమన్వయం చేయగల పాలనాదక్షుడు మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో వరుసగా రాష్ట్రం నంబర్ వన్‌లో నిలుస్తోందని, ఇది తాము చెబుతున్న విషయం కాదని, కేంద్ర ప్రభుత్వ నివేదికలో స్పష్టంగా తేటతెల్లం చేస్తున్నాయని వివరించారు. వారి మాటల్లోనే మోసం స్పష్టంగా తెలుస్తోందన్నారు. వాస్తవానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో రెండేళ్లు కరోనా మింగేసిందని తెలిపారు. మిగతా మూడేళ్ల పాలనలోనే జగనన్న ఇంత అభివృద్ధి చేయగలిగారని చెప్పారు. జగనన్నకు మరో ఐదేళ్లు అవకాశం ఇస్తే ఇంతకు మూడింతలు అభివృద్ధి చేసి చూపిస్తారని పేర్కొన్నారు.

**గుంటూరు వెస్ట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా**

గుంటూరు వెస్ట్ నియోజకవర్గం నుంచి తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని వైఎస్సార్ సీపీ గుంటూరు వెస్ట్ అభ్యర్థి విడదల రజిని అన్నారు. మంత్రిగా నగరంలో అభివృద్ధికి చేయూతనందించానని, వెస్ట్ నుంచి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. మనతో మన రజినమ్మ కార్యక్రమంలో భాగంగా మంత్రి రజిని 20వ డివిజన్‌లోని నల్లచెరువు 17, 18, 19, 20 వ ల్కెన్లులో పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో భారీ సంఖ్యలో ముస్లిం మహిళలు మంత్రి రజినికి ఎదురేగి ఘన స్వాగతం పలికారు. వైఎస్సార్ సీపీ పాలనలో తామంతా లబ్ధి పొందామని, తమ మద్దతు ఫ్యాను గుర్తుకే నని స్పష్టం చేశారు. కార్యక్రమంలో 20వ డివిజన్ వైఎస్సార్ సీపీ డివిజన్ నాయకులు కంతేటి శ్యామ్, ఖాజా మొహియుద్దీన్, శ్రీనివాసరెడ్డి, రామిశెట్టి రవి, నాగూర్, ఇర్ఫాన్, జుబేర్, టెంట్ హౌస్ బాబు, ఇబ్రహీం, బాబు తదితరులు పాల్గొన్నారు. 52వ డివిజన్‌లో చంద్రయ్య నగర్, రజక కాలనీ, సగర కాలనీ 16 వల్కెనులో పర్యటించారు. కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్, మాజీ కార్పొరేటర్ ఆలా సాంబశివరావు, డివిజన్ అధ్యక్షుడు మాదాల కిరణ్, కడియం రామాంజనేయులు, రెడ్డి కోటేశ్వరరావు, మద్దుల రాజా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ రోజే ఎలక్షన్ అయిపోవాలి

- మహిళల భద్రత నిమిత్తం పొలిటికల్ సెన్సార్ బోర్డ్
- పెమ్మసాని ఊపిరి ఉన్నంతవరకు అమరావతిని టచ్ చేయలేరు
- 'నారీ గళం' సమావేశంలో పెమ్మసాని

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

'మహిళా శక్తిని మహాశక్తిగా గుర్తించిన ఘనత రాజకీయ అవకాశాలు కల్పించిన ఎన్టీఆర్ ది. అలాంటి మహిళలకు రాజకీయంగా భద్రత కల్పించాలంటే పొలిటికల్ సెన్సార్ బోర్డ్ ఉండాలి.' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు అన్నారు. గుంటూరులోని స్థానిక సిద్ధార్థ గార్డెన్స్ లో బుధవారం జరిగిన 'నారీ గళం' సమావేశానికి ముఖ్య అతిథిగా పెమ్మసాని గారు సతీ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్, చంద్రబాబు మహిళల ఉన్నతికి కృషి చేశారని, అలాంటి నాయకుల తర్వాత వచ్చిన జగన్ మహిళలపై కనీస గౌరవం లేకుండా ప్రవర్తిస్తున్నారని అన్నారు. మహిళలు రాజకీయంగా ఎదగాలని చెబుతూ చదువు, విజ్ఞానం ఉన్నప్పటికీ రాజకీయ శక్తిగా మహిళలను ఉన్నత స్థాయికి చేర్చడానికి సహకరిస్తుందని పేర్కొన్నారు. అందుకుగాను పార్లమెంట్ సాక్షిగా తన సహకారం తాను అందిస్తానని ఆయన చెప్పారు. రాజకీయంగా సోషల్ మీడియాకు ఒక సెన్సార్ బోర్డు ఏర్పాటు



చేసినప్పుడే మహిళలు ధైర్యంగా రాజకీయాల్లోకి రాగలరు అని పెమ్మసాని తెలిపారు. ఈ పెమ్మసాని ఊపిరి ఉన్నంతవరకు అమరావతిని గాని ఏపీని గాని ఎవరూ టచ్ చేయలేరని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా బదులిచ్చారు. కాగా కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు దగ్గుబాటి పురందరేశ్వరి ఆన్లైన్ ద్వారా మాట్లాడుతూ నారీ గళం సమావేశం గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో మహిళలు చురుకైన పాత్ర పోషించాలన్నారు. అన్ని వర్గాలకు, మతాలకు న్యాయం జరిగేలా చూడాలంటే కూటమి ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. మోదీ ఆధ్వర్యంలో భారతదేశ మూడవ అతి పెద్ద ఆర్థిక దేశంగా ఎదిగిందని చెప్పారు. అభివృద్ధిని పరుగులు పెట్టించే చంద్రబాబు నాయుడు వంటి నాయకుడు, ప్రజా సమస్యలను ప్రశ్నించేందుకే ఆవిర్భవించిన జనసేన కలిసి ప్రయాణిస్తున్న ఈ కూటమికి ప్రజలు సహకరించి ఎన్నికల్లో విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి అసెంబ్లీ అభ్యర్థి పిడుగురాళ్ల మాధవి, మహిళా టిడిపి నాయకురాలు మాగంటి రూప, డాక్టర్ శ్రీ రత్న తదితర టిడిపి జనసేన బిజెపి మహిళా నాయకులు పాల్గొన్నారు.

## గుంటూరు తూర్పులో కూటమి విజయం తథ్యం!

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్యబ్యూరో**

గుంటూరు తూర్పు నియోజకవర్గం 1వ వార్డ్ జియావుద్దీన్ నగర్ కి చెందిన, మాలపాటి లక్ష్మారెడ్డి, తోటా దిలీప్, వేణు, పప్పుల రామారెడ్డి, కోదండ రామయ్య,, అశోక్, తిరుపతి రెడ్డి, అప్పారావు, బాజీ, కరీముల్లా, అంకినీడు, సైదులు, తదితరులు సుమారు 100 మంది వైసిపి నాయకులు కార్యకర్తలు గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్,గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసిర్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ ఎమ్మెల్యే అభ్యర్థి నసీర్ వారికి కడవాలి కప్పి పార్టీలో ఆహ్వానించారు. టిడిపి హయాంలో 70 శాతం పూర్తి చేసిన నందివెలుగు బ్రిడ్జిని మిగిలిన 30% ఐదేళ్లలో పూర్తి చేయలేని అసమర్థుడు అన్నారు. రాబోయే రోజుల్లో అతని భజనపరులు తప్పితే ఆ పార్టీలో ఎవరు ఉండరని కార్యకర్తలంతా కూటమి విజయానికి సైనికుల్లా పనిచేయాలన్నారు. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక అభివృద్ధి ఎలా ఉంటుందో చూపిస్తారని నసీర్ అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్, తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహ కార్యదర్శి చిట్టాబత్తిని చిట్టిబాబు, దాసరి రాజా మాస్టర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దుగ్గిరాల సీతారామయ్య, ఎర్ర గోపి నాగేశ్వరరావు,మేకల రవీంద్రబాబు, బిళ్ళ వెంకటేశ్వర్లు, బషీ, పటాన్ జెబి, తదితరులు పాల్గొన్నారు.

# జాతరను తలపించిన నారా లోకేష్ నామినేషన్ ర్యాలీ

(మొదటి పేజీ తరువాయి)

కూటమికి చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నేతలు 2సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. మంగళగిరి టిడిపి సమన్వయకర్త నందం అబద్దయ్య, జనసేన సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాసరావు, బిజెపి సమన్వయకర్త పంచుమర్తి ప్రసాద్ నేతృత్వంలో మధ్యాహ్నం 2.34 గంటలకు రిటర్నింగ్ అధికారి రాజకుమారి గనియాకు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఉదయం 10.30గంటల ప్రాంతంలో టీడీపీ-జనసేన-బీజేపీకి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నేతలు పాతమంగళగిరి సీతారామ కోవెల వద్దకు చేరుకున్నారు. నారా లోకేష్ నామినేషన్ పత్రాలతో కూటమినేతలు ఆలయంలో పూజలు నిర్వహించగా, వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. నామినేషన్ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంటు టిడిపి ప్రధానకార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి పట్టణ అధ్యక్షుడు దామర్ల రాజు, మంగళగిరి మండలపార్టీ అధ్యక్షులు తోట పార్థసారధి, రాష్ట్ర బిసిసెల్ ఉపాధ్యక్షుడు రేఖా సుధాకర్ గౌడ్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దొప్పలపూడి జ్యోతిబసు, తెలుగుమహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, గుంటూరు పార్లమెంటు ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేమూరి మైనర్ బాబు, పట్టణ పార్టీ మాజీ అధ్యక్షుడు ఇట్టా పెంచలయ్య, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఇబ్రహీం, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి, పార్టీ సీనియర్ నాయకుడు దొంతిరెడ్డి సాంబిరెడ్డి, జనసేన రాష్ట్ర కార్యదర్శి బేతపూడి విజయశేఖర్, సంకా బాలాజీ గుప్త, నైనాల లావణ్య, చాగంటిపాటి పూర్ణ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



**జైత్ర యాత్రలా సాగిన లోకేష్ నామినేషన్ ర్యాలీ**

మంగళగిరి సీతారామకోవెల వద్ద పూజల అనంతరం పట్టణంలో టిడిపి-జనసేన-బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ జైత్రయాత్రలా సాగింది. మంగళగిరి ప్రధాన వీధులు జనంతో హోరెత్తాయి. మండుటెండలో సైతం కార్యకర్తలు, అభిమానులు ఏ మాత్రం వెనక్కి తగ్గలేదు. సీతారామ కోవెల నుంచి మిద్దెసెంటర్, వైష్ణవి కళ్యాణమండపం, పాతబస్టాండు మీదుగా ర్యాలీ కొనసాగింది. ర్యాలీకి అడుగడగునా మంగళగిరి ప్రజలు సంఘీభావం తెలిపారు. యువతీ యువకులు, వృద్ధులు సైతం డ్యాన్సులు వేస్తూ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. నారా లోకేష్ తరపున నామినేషన్ ర్యాలీకి అడుగడుగునా మహిళలు నీరాజనాలు పట్టారు. నియోజకవర్గం నలుమూలల నుంచి వేలసంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు ద్విచక్రవాహనాలపై జెండాలు కట్టుకుని ర్యాలీలో పాల్గొన్నారు. డప్పు శబ్దాలు, డిజె సౌండ్లు, సంప్రదాయ నృత్యాలతో జనజాతరను తలపిం చింది. యువనేతకు సంఘీభావంగా ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల నేతలు భారీగా తరలివచ్చారు. పసుపు జెండాలు, టోపీలు ధరించి తెలుగుదేశం కార్యకర్తలు, అభిమానులు కార్యక్రమానికి హాజరయ్యారు.

**లోకేష్ లక్ష మెజారిటీతో గెలవడం ఖాయం**

నామినేషన్ దాఖలు తర్వాత మంగళగిరి నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ.. నియోజకవర్గ చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా అశేష ప్రజానీకం ర్యాలీకి హాజరయ్యారని ఆనందం వ్యక్తంచేశారు. లోకేష్ లక్ష మెజార్టీతో గెలుస్తారు. ఆయన రాలేకపోయినా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలే సారథులై కార్యక్రమాన్ని ముందుకు నడిపించారు. ఈ జనసందోహమే విజయానికి సూచిక అని అన్నారు. జనసేన సమన్వ యకర్త చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఈ రోజు మంగళగిరి చరిత్రలో ఓ సువర్ణాధ్యాయం. స్థానిక ప్రజలకే పగ్గాలు ఇచ్చే దిశగా నారా లోకేష్ అడుగులు వేశారు. టిడిపి-జనసేన-బీజేపీ బలపర్చిన ఉమ్మడి అభ్యర్థి నారా లోకేష్ నామినేషన్ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, మైనార్టీ నాయకులు భాగస్వాము లయ్యారు. మనకోసం పనిచేసే నారా లోకేష్ ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బీజేపీ సమన్వయకర్త పంచుమర్తి ప్రసాద్ మాట్లాడుతూ.. టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి అభ్యర్థిగా నారా లోకేష్ నామినేషన్ కార్యక్రమం అంగరంగ వైభవంగా సాగింది. టీడీపీ-జనసేన-బీజేపీ నాయకులు, కార్యకర్తలతో పాటు వేలాది ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారన్నారు. ఎన్.లావణ్య మాట్లాడుతూ.. టీడీపీ-జనసేన-బీజేపీ ఆధ్వర్యంలో ప్రజాప్రభుత్వం కోసం 5కోట్లమంది ప్రజలు ఎదురుచూస్తున్నారు. బడుగు, బలహీనవర్గాల చేతులమీదుగా లోకేష్ నామినేషన్ వేయడం, ఆయా వర్గాలకు టిడిపి ఇచ్చే ప్రాధాన్యతకు అద్దంపడుతోందని అంటూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# గురజాల నియోజకవర్గంలో మొదటి రోజు రెండు నామినేషన్లు





గురజాల, మేజర్ న్యూస్ : గురువారం నుండి మొదలైన అసెంబ్లీ ఎన్నికల నామినేషన్లు గురజాల నియోజకవర్గం నుండి ఇద్దరు అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ అధికారి రమణ కాంత్ రెడ్డి అందజేశారు. నేషనల్ నవక్రాంతి పార్టీ నుండి కనకం శ్రీనివాసరావు, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుండి ఎర్రమొత్తు ప్రసాద్ రావు తమ నామినేషన్లు దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు.

# పొన్నూరు పట్టణంలోని ఆరో వార్డులో ధూళిపాళ్ల ఎన్నికల ప్రచారం



పొన్నూరు మేజర్ న్యూస్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ పొన్నూరు నియోజకవర్గ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ గురువారం ఆరో వార్డులో ప్రచారాన్ని నిర్వహించారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ, సూపర్ సిక్స్ లోని పథకాలను వివరిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ, వార్డులోని ప్రజలకు తెలియజేస్తూ, వారి సమస్యలు అడిగి తెలుసుకున్న, ఉమ్మడి అభ్యర్థి ధూళిపాల నరేంద్ర కుమార్, అదేవిధంగా రేపు రాబోవు ఎన్నికల లో సైకిల్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. రైతు బజార్ లోని వ్యాపారస్తులను వినియోగదారులను, కలసి. తనకు మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా ధూళిపాళ్ల మాట్లాడుతూ వైకాపా పాలనలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే తెలుగుదేశం పార్టీకే ఓటు వేయాలని ఆయన కోరారు. తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని ఆయన కోరారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ఓట్లు వేయించుకొని వారికి మోసం చేశారన్నారు. నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రచారంలో టిడిపి శ్రేణులు, జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నామినేషన్ దాఖలు చేసిన ఇద్దరు నేతలు





సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: పల్నాడు జిల్లా, సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గలో గురువారం పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున రంగశెట్టి నాగేశ్వరరావు నామినేషన్ దాఖలు చేశారు. తన నామినేషన్ పత్రాలను సత్తెనపల్లి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిమురళి కృష్ణ కు అందజేసారు. ఎన్నికల సిబ్బంది నామినేషన్ను క్షుణ్ణంగా పరిశీలించిన పిదప నామినేషన్ స్వీకరించిన రిటర్నింగ్ అధికారి. కాగా గోదా వెంకటరమణ సత్తనపల్లి నియోజకవర్గం జాతీయ జనసేన పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.

# దండకారణ్యంలో జరుగుతున్న నరమేధాన్ని ఖండించాలన్న ప్రజా సంఘాలు



పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : బిజెపి ప్రభుత్వం దండకారణ్యాన్ని,అడవులను అణువణువున జల్లెడ పడుతూ, అడవులనే కేంద్ర సాయుధ బలగాలుగా ఏర్పాటు చేసుకొని నక్సలైట్ల ఏరివేతే లక్ష్యంగా పనిచేస్తూ గత మూడున్నర నెలల కాలంలో 79 మంది అమాయక ఆదివాసీ ప్రజలను పొట్టన పెట్టుకున్నారు. దండకారణ్యంలో ఉన్న అపారమైన ముడిసరుకు, నిధి నిక్షేపాలు, రంగురాళ్లు, మైనింగ్‌లను దోపిడీ చేసేందుకు అంబానీ, ఆదాని, టాటా,బిర్ల, జిందాల్ లాంటి కార్పొరేట్ కంపెనీలకు గుత్తా పెట్టుబడిదా రులకు అడవులను అప్పజెప్పా లని, ఈ భయంకర బూటకపు ఎన్కౌంట ర్లకు బిజెపి ప్రభుత్వం కోరుకుంటుంది. ఖనిజ సంపద కొల్లగొట్టడానికి ఎంతటి మారణ హోమా నికైనా వెనుకాడని పాలకవర్గాలు, ఆదాని,అంబానీ లాంటి కార్పోరేట్ వర్గాల కోసం ఈ దేశ పౌరులైన ఆదివాసీలపై యుద్ధం పేరుతో వైమానిక దాడులు చేస్తూ సైనిక బలగాలను ఉపయోగించడం దేశభక్తిగా చెప్పు కుంటున్నారు.దేశ వనరుల రక్షణ కోసం,దేశ ప్రజల స్వేచ్ఛ,స్వాతంత్ర్యం,సమానత్వం కోసం ఉద్యమించడం నేటి పాలకులకు దేశద్రోహంలా అనిపిస్తుంది.ఈ మారణ హోమాన్ని వెంటనే నిలిపివేయాలని,అడవులలో ఉన్న కేంద్ర రాష్ట్ర స్థాయిలో బలగాలను వెనక్కి పంపాలని, అక్కడ శాంతిని నెలకొల్పాలని,బూటకపు ఎన్కౌంటర్లను నిలిపివేసి,మావోయిస్టులతో ప్రభుత్వం చర్చలు జరపాలని,దళారి దోపిడి పాలక పార్టీలు,కార్పొరేట్ కంపెనీలు కుమ్మక్కై చేస్తున్న ఈ ధమనకాండను ప్రజలు,ప్రజాస్వామిక వాదులు ముక్తకంఠంతో ఖండించాలని కోరుచున్నామనీ, పిడిఎం రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాసరావు,ఎం సిపిఐ జిల్లా అధ్యక్షులు కృష్ణ, సిపిఐ పట్టణ కార్యదర్శి కృష్ణా నాయక్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

# కూలిన ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం పిట్టగోడ

మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: మాచర్ల పట్టణం శ్రీశైలం రోడ్డులో గల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహము పిట్ట గోడ శిధిలావస్థకు చేరి గురువారం కూలింది. మధ్యాహ్నం సమయం కావడంతో విద్యార్థినీలు తరగతి గదుల్లో ఉండడంతో పెను ప్రమాదం తప్పింది. పిట్టగోడ కూలిన విషయం గురించి హాస్టల్ వార్డెన్ సుమని ని వివరణ కోరగా వసతి గృహం నిర్మాణం ఎప్పటిదో అవ్వడం వల్ల పిట్టగోడ పగుళ్లు ఇచ్చి కూలిందని తెలిపారు. పిట్టగోడ కూలీన సమయంలో విద్యార్థులు ఎవరు అక్కడ లేరని ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదని వివరించారు. వసతి గృహం శిధిలావస్థకు చేరిందని పై అధికారులకు ఎప్పుడో ఫిర్యాదు చేశామని, అప్పుడు అధికారులు వచ్చి చూసి త్వరలోనే కొత్త బిల్డింగు ఏర్పాటు చేద్దామని చెప్పారని హాస్టల్ వార్డెన్ సుమని తెలిపారు



# అన్ని పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలో ఈ పథకాన్ని పెట్టి రైతులను కాపాడండి



పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : మన దేశంలో అన్ని పార్టీలకు సూచన మీ ఎన్నికల మేనిఫెస్టోలో ఈ పథకాన్ని కూడా పెట్టండి. రైతులను కాపాడండి! అంటూ సామాజిక కార్యకర్త ముత్యం బాలగంగాధర్ రెడ్డి అన్ని పార్టీలకు సూచించారు. పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలోని మెయిన్ రోడ్డు పై జాతిపిత మోహన్ దాస్ కరంచంద్ గాంధీ విగ్రహం వద్ద బ్యానర్ కట్టి ప్రచారం చేస్తున్నారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. ప్రజలారా, రాజకీయ పార్టీ నాయకుల్లారా, మీ ఎన్నికల మేనిఫెస్టోలో అనేక రకాల ఉచిత పథకాలను ప్రవేశపెడుతున్నారు. కాబట్టి "మన దేశానికి వెన్నుముక రైతులు" రైతు లేనిదే రాజ్యం లేదు కాబట్టి రైతులకు కూడా విత్తనాలను, ఎరువులను, పురుగుమందులను ఉచితంగా ఇచ్చే పథకాన్ని మీ అందరి ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టండి, రైతులను ప్రోత్సహించండి, రైతులను కాపాడండి. పంట సాగు విస్తీర్ణాన్ని వంద శాతానికి పెంచండి. భారతదేశాన్ని బంగారు దేశాన్ని చేయండి. అని దేశంలోని అన్ని పార్టీలను కోరుచున్నట్లు తెలిపారు.

# వైసీపీలోనే కొనసాగుతా.... మాజీ కౌన్సిలర్ విజయబాబు



పొన్నూరు మేజర్ న్యూస్ : నేను తెలుగుదేశం పార్టీలో చేరినట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని 19వ వార్డు మాజీ కౌన్సిలర్ విజయ్ బాబు స్పష్టం చేశారు. ఇటీవల మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోవటంతో ఆయనతో పాటు నేను కూడా పార్టీ మారినట్లు ప్రచార మాధ్యమాల్లో వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని ఆయన పేర్కొన్నారు .వైయస్సార్ పార్టీ ఏర్పడినప్పటి నుండి వైయస్ జగన్మోహన్ రెడ్డి వెంటే ఉన్న తాను పార్టీ మారే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. పొన్నూరు వైఎస్ఆర్సిపి మాజీ సమన్వయకర్త రావి వెంకటరమణ తో నడిచినప్పటికీ ఆయనతో పాటు పార్టీ మారాననడంలో ఎటువంటి వాస్తవం లేదని తాను వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన వైయస్సార్ సీపీ పార్టీలోనే ఉంటానని స్పష్టం చేశారు.

# వైసీపీకి కుమ్మర శాలివాహనులు పూర్తి మద్దతు



పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : పిడుగురాళ్ల పట్ట ణంలో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డిని ఈ రోజు కుమ్మర శాలివా హన మాచర్ల నియోజక వర్గం పాంప్లెట్ ఆవిష్కరణ జరిగింది. వైసీపీ ప్రభుత్వంలో కుమ్మర్లకు అందిన సంక్షేమ పథకాలు గురజాల నియోజకవర్గంలో ఉన్న కుమ్మర్ల గడప గడపకు తెలియజేయటం ఈ పాంప్లెట్ ముఖ్య ఉద్దేశం అని ఆంధ్రప్రదేశ్ కుమ్మర యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు గొల్లపల్లి లలిత్ ప్రజాపతి అన్నారు. వైసీపీ గురజాల ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కుమ్మర్ల అభివృద్ధికి, సామాజిక రాజకీయ గుర్తింపునకు వై యస్ అర్ కృషి చేశారని, ఇప్పుడు ముఖ్యమంత్రి వై. యస్. జగన్మోహన్ రెడ్డి కుమ్మర్లకు ప్రత్యేక కార్పొరేషన్, తొలి తెలుగు మహిళ కవయిత్రి మొల్ల జయంతిని ప్రభుత్వం నిర్వహిస్తుందని, నవరత్నాల ద్వారా ప్రతి పేదవానికి కావలసిన విద్య, వైద్యం, ఆర్థిక అభివృద్ధికి కృషిచేసారన్నారు. కుమ్మర యువసేన నియోజకవర్గం అధ్యక్షులు గొల్లపల్లి అనిల్ మాట్లాడుతూ మరోసారి రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వస్తేనే బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గురజాల నియోజకవర్గం కుమ్మర సంఘం నాయకులు కానుళ్ళ సురేష్, రాజవరపు శ్రీను, గొల్లపల్లి వెంకటేష్, మణికంత, అమర్నాథ్, భద్రయ్య, తొగటి శ్రీను, పాల్గొన్నారు.

## జనసేన పార్టీకి "బొర్రా" రాజీనామా



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: జనసేన పార్టీకి సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన నేత బోర్రావెంకట అప్పారావు రాజీనామా చేసినట్లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గ ప్రజలు స్థానిక నాయకత్వాన్ని కోరుకుంటున్నారు..ఎగుమతి దిగుమతి నాయకత్వాన్ని కాదు.. సత్తెనపల్లి నియోజకవర్గ స్థానిక సమస్యలపై పోరాటమే నా ఎజెండా అంటూ వెంకట అప్పారావు అన్నారు. నన్ను నమ్మి నా వెంట నడిచిన ప్రతి కార్యకర్తను నా గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా..భవిష్యత్తు రాజకీయ కార్యాచరణ ప్రణాళికను త్వరలో ప్రకటిస్తానని ఆయన తెలిపారు.

## ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయం ఖాయం: తాడిశెట్టి



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: వచ్చే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయం ఖాయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తాడిశెట్టి మురళీ మోహన్ తెలిపారు. గురువారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ కూటమి అభ్యర్థి గల్లా.మాధవి దంపతులు మురళిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎన్ డి ఏ కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన అనుచర వర్గం మొత్తం తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని సూచించారు. అలాగే పశ్చిమ నియోజకవర్గంలో మీ విజయం ఖాయమని వారికి వివరించారు.

## అగ్నిమాపక వారోత్సవాలు 5వ రోజు



పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : ఏప్రిల్ 18 ( అగ్నిప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా అవగాహన ఉండాలని పిడుగురాళ్ల ఫైర్ స్టేషన్ ఆఫీసర్ కె శ్రీనివాసరావు పేర్కొన్నారు. పిడుగురాళ్ల అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో గురువారం అగ్నిమాపక వారోత్సవాల లో భాగంగా 5వ రోజున శ్రీ వెంకటేశ్వర ఆగ్రో ఫీలింగ్ స్టేషన్, రాయల్ ఏజెన్సీ హెచ్పీ గ్యాస్ నందు నిర్వహించిన అవగాహన సదస్సులో కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం కె శ్రీనివాసరావు మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు గృహిణులు వంటగదుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్గో ఫైర్ యాక్సిడెంట్?లో 66 మంది చనిపోయిన ఘటన అందరినీ కలిచివేసింద న్నారు. ఈ విషాదాన్ని జ్ఞాపకం చేసుకుంటూ ఏప్రిల్ 14 నుండి జాతీయ అగ్నిమాపక దినంగా జరుగు తున్నాయి. అందులో భాగంగానే పిడుగురాళ్ల పట్టణంలో వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. అగ్నిప్రమాదల కు కారణం నిర్లక్ష్యంగా పొగ తాగడం, విద్యుత్ షార్ట్ సరక్యూట్, వంట గ్యాస్, ఎక్కువ వేడికి గురయ్యే వస్తువుల కారణంగా ప్రమాదలు జరుగుతాయని తెలిపారు. హాస్పిటల్, స్కూల్స్, ఆఫీస్?లలో అగ్నిమాపక అవగాహన కార్యక్రమాలు చేస్తున్నారు సిబ్బంది. సేఫ్టీ కోసం అనేక చర్యలు చేపడుతున్నామన్నారు. అగ్నిప్రమాదం సంభవించిన సమయంలో ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకునే కంటే ముందే అక్కడ ఉన్న ప్రజలు అవగాహనతో మంటలు ఆర్పే ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ సమ్మర్లో కిచెన్, గోడౌన్స్ షాపులలో ఫైర్ సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి తప్పనిసరిగా ఫైర్ పట్ల అందరికీ అవగాహన ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమములో లీడింగ్ ఫైర్ మెన్ పి వి రమణారావు, డ్రైవర్ ఆపరేటర్, యస్ శ్రీనివాసరెడ్డి, ఫైర్ మెన్ యస్ కె బాద్ షా,హెూమ్ గార్డ్స్ పి మరియ దాసు, సి హెచ్ పిచ్చయ్య, బి నరసింహ రావు,వి రామాంజనేయలు,పాల్గొన్నారు.

## అక్రమ మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు -సెబ్ సీఐ వెంకట రమణ

గురజాల, మేజర్ న్యూస్ : అక్రమ మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సెబ్ సీఐ వెంకట రమణ హెచ్చరించారు. దాచేపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని గురువారం అరెస్టు చేశారు. షేక్ సైదా అనే వ్యక్తి 90 మద్యం బాటిలను అక్రమంగా విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడులు నిర్వహించగా మద్యం బాటిల్సన్ స్వాదిన పంచుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రత్యేకంగా దాడులు నిర్వహిస్తూ



అక్రమంగా మద్యము మరియు నాటు సారాయి అమ్మే వ్యక్తులపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోబడతాయని, మరియు ఇతర రాష్ట్రాల లేదా పరిమితిని మించి మద్యమును లేదా నాటు సారాయికి సంబంధించిన సమాచారం తెలిసినచో గురజాల స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ వారి ఫోన్ నెంబరు 8555966363 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వవలసిందిగా మనవి చేస్తున్నాము. ఈ దాడులలో గురజాల స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కన్నెగంటి హనుమంతు 139 వ జయంతి వేడుకలు



రెంటచింతల మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన రెంటచింతల లోని స్థానిక గిరిజన సంక్షేమ పాఠశాలలో కన్నెగంటి హనుమంతు 139 వ జయంతి వేడుకలు ఘనంగానే నిర్వహించారు, కన్నెగంటి హనుమంతు ఫౌండేషన్ అధ్యక్షులు నారాయణపురం శ్రీనివాసరావు మాట్లాడుతూ నారు పోశావా? నీరు పెట్టావా? కోత కోశావా? ఎందుకు కట్టాలిరా శిస్తు!.. అంటూ నిలదీసిన ఆ గొంతు పల్నాటి ప్రజల్లో పరపాలనకు వ్యతిరేకంగా ఉద్యమస్ఫూర్తిని నింపింది. సామాన్య రైతు కుటుంబంలో పుట్టి సాధారణ రైతు జీవితం గడుపుతున్న ఆ శక్తి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ముప్పుతిప్పలు పెట్టింది. ఆ స్ఫూర్తి, ఆ శక్తే.. పల్నాడు పుల్లరి ఉద్యమానికి వెన్నుముకగా నిలిచిన కన్నెగంటి హనుమంతు! అన్నారు, అనంతరం వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు పూజల రామయ్య, ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు పూజల వెంకట్రామయ్య మాట్లాడుతూ దేశంలో సహాయ నిరాకరణ ఉద్యమం జోరుగా సాగుతున్న తరుణంలోనే పల్నాడులో పుల్లరి సత్యాగ్రహం ఊపందుకుంది. పుల్లరి అంటే పచ్చిక మైదానాలపై విధించే పన్ను. అడవుల్లో కట్టెలు కొట్టాలన్నా, మైదానాల్లో పశువుల్ని మేపాలన్నా శిస్తు కట్టాల్సిందేనన్న బ్రిటిష్ ఆజ్ఞలను ధిక్కరిస్తూ సత్యాగ్రహ స్ఫూర్తి పల్నాడు మొత్తం వ్యాపించింది. ఈ ఉద్యమ కాలంలో హనుమంతును పలుమార్లు బ్రిటిష్ పాలకులు అరెస్టు చేశారు. సత్యాగ్రహ కొనసాగింపుగా నల్లమల ప్రాంత చెంచులతో కలిసి హనుమంతు పోరుబాట పట్టారు. 1921%-%22 కాలంలో హనుమంతు పేరు వింటే పల్నాడులో బ్రిటిష్ అధికారులకు ముచ్చెమటలు పట్టేవంటే అతిశయోక్తి కాదు. కన్నెగంటి హనుమంతు కోర మీసము దువ్వి.. పలనాటి ప్రజలచే పన్నులెగగొట్టించె అని కవులు ఆయన పోరాటాన్ని గానం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతరం చదువులోను,ఆట,పాటలలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు చిరు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో నాళం చిన్న బాబు, పల్లెర్ల భారతి,గాదే లుర్థు మర్రెడ్డి,ఆకుల నరసింహారావు,అమరం,నాగిరెడ్డి,షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు

## ఇండియా కూటమి గుంటూరు పార్లమెంట్ సిపిఐ పార్టీ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ ను గెలిపించండి

పెదకాకాని మేజర్ న్యూస్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఉదయం పెదకాకాని లో ఇండియా కూటమి గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ రోడ్ షో కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి పొన్నూరు నియోజకవర్గ సిపిఐ పార్టీ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఇండియా కూటమి – కాంగ్రెస్, సిపిఐ, సీపీఎం, ఆమ్ ఆద్మీ పార్టీలు బలపరిచిన గుంటూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ గారి ఎన్నికల గుర్తు కంకి కొడవలి పొన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి జక్కా రవీంద్రనాథ్ గారి గుర్తు హస్తం ల పై ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు అభ్యర్థి జంగాల మాట్లాడుతూ భారతదేశంలో బిజెపి రెండవ దప అధికారంలోకి వచ్చిన తర్వాత కుల మతాల ఘర్షణలు పేరేపించడం వలన క్రిస్టియన్లకు మైనార్టీలకు రక్షణ కరువైందన్నారు ఈనాడు ఆంధ్రప్రదేశ్లో అధికారంలో ఉన్న వైసిపి



ప్రతిపక్షంలో ఉన్న టిడిపి కూడా మోడీ అడుగులకు మడుగులు ఒత్తుతున్నారని ప్రజలు ఆ రెండు పార్టీలకు ఓటు వేస్తే బిజెపికి వేసినట్లేనని అన్నారు మేము సిపిఐ పార్టీగా సిఏఏ పై నిరంతర పోరాట కొనసాగించామని మరలా తిరిగి బిజెపి అధికారంలోకి వస్తే బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కూడా మార్చి వేసే ప్రమాదం ఉందని ముస్లిం మైనార్టీ వర్గాలకు అండగా ఉండే సిపిఐ పార్టీ కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసి పార్లమెంటుకు పంపించవలసినదిగాను అదేవిధంగా పొన్నూరు నియోజకవర్గ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి జక్కా రవీంద్రనాథ్ ను హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించ వలసినదిగా అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అగ్రిగోల్డ్ బాధితుల జిల్లా కార్యదర్శి కేతినేని అగస్టీన్, గుంటూరు జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి గుంటూరు జిల్లా ఎఐటియుసి కార్యదర్శి మేడ హనుమంతరావు అధ్యక్షులు ఆకిటి అరుణ్ కుమార్ ఏఐవైఎఫ్ నాయకులు సుభాని వలి జంగాల చైతన్య ఏ ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు బందెల నాజర్జి దర్శి లింగారావు గోపి సుబ్బారావు ఆర్ శ్రీనివాసరావు గంగా సిహెచ్ విజయలక్ష్మి ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ హయాంలో పెట్టుబడుల్లో రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచింది - గల్లా మాధవి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గారు గెలవాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ, ప్రజలను చైతన్య పరుస్తూ సాగే పెడల్ ఫర్ ప్రోగ్రెస్ (సైకిల్ యాత్ర) ను నియోజకవర్గంలో జరిగే యాత్రను విజయవంతం చేయాలని మాధవి పిలుపునిచ్చారు. గురువారం గుంటూరు పశ్చిమలో తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ ఆధ్వర్యంలో చేపిట్టిన సైకిల్ యాత్రను గుంటూరు పశ్చిమ తెలుగుదేశం అభ్యర్థి పిడుగురాళ్ల మాధవి ప్రారంభించారు. ముందుగా వేళాంగిణి నగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని మ్మెదలు పెట్టారు.సందర్భముగా మాధవి మాట్లాడుతూ .. నిరుద్యోగ యువత సమస్యలు తెలుసుకునేందుకే సైకిల్ యాత్ర చేస్తున్నామన్నారు. యువత చైతన్యంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల అన్ని వర్గాల ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని చెప్పారు. ఐదేళ్లుగా ఉద్యోగ నోటిఫికేషన్లు లేక యువకులు రోడ్లపై తిరుగుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. తిరిగి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర ప్రగతి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మల శేషయ్య, రావెళ్ల వెంకటరమణ (పార్లమెంట్ అధ్యక్షుడు), వంశి కృష్ణ (నియోజకవర్గ అధ్యక్షులు), తెలగతోటి సుధీర్, వడ్లమూడి వెంకటేస్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనసు గెలిచిన నాయకుడు జగనన్న



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ప్రజల మనసు గెలిచిన నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు నల్లకుంట ప్రాంతానికి చెందిన దాదాపు 30 కుటుంబాల వారు గురువారం మంత్రి విడదల రజిని ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. వీరంతా శ్యామలానగర్ రెండో లైనులోని మంత్రి నివాసానికి చేరుకుని పార్టీ కండువాలు కప్పుకున్నారు. వీరందరినీ మంత్రి విడదల రజిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇటింటికీ సంక్షేమం అందించిన గొప్ప ప్రభుత్వం తమదని చెప్పారు. ఏకంగా 5 లక్షల కోట్ల లబ్ధిని డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా ఈ రాష్ట్ర ప్రజలు తమ ప్రభుత్వ హయాంలో పొందారని తెలిపారు. ముఖ్యమ ంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంచలన పరిపాలన వల్లనే ఇదంతా సాధ్యమైందని పేర్కొన్నారు. సచివాలయాల ఏర్పాటు పరిపాల నలో సరికొత్త విప్లవానికి తీరతీసిందని చెప్పారు. వైద్యం, విద్య, వ్యవసాయం.. ఈ మూడు రంగాల్లో రాష్ట్రంలో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులు ఎప్పటికీ నిలిచిపోతాయని పేర్కొన్నారు. ప్రజలను మోసం చేయడం ఎలానో టీడీపీ బాగా తెలుసని వెల్లడించారు. ఎన్నికల సమయంలో ప్రజలపై విపరీతమైన కపట ప్రేమ కనబరిచే నాయకుడు ఎవరైనా ఉన్నారు అంటే.. అది చంద్రబాబునాయుడు మాత్రమే అని దుయ్యబట్టారు. ఎల్లకాలం ప్రజలను మోసం చేస్తామంటే కుదరదని స్పష్టం చేశారు. ప్రజలకు అన్నీ తెలుసని మరోసారి మంచిని, గొప్ప నాయకుడిని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని వివరించారు. ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరుతున్నారని, ఇది ఎంతో గొప్ప విషయమని వెల్లడించారు. ప్రభుత్వం చేసిన మంచే ఇలాంటి కీలక పరిణామాలకు కారణమని తెలిపారు. తెలుగుదేశంపార్టీ నాయకులకు ఓటమి భయం పట్టుకుందని, అందుకే తమ నాయకుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై హత్యాయత్నాలకు తెగబడుతున్నారని దుయ్యబట్టారు. ప్రజలే టీడీపీకి బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. టీడీపీ నుంచి ఓర్సు వెంకటేశ్వర్లు, ఓర్సు బాల వెంకట్రావ్, ఓర్సు అజయ్, ప్రసాద్, ఏసు, అజయ్ యాదవ్, ముసలయ్య తదితరులు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ లో చేరారు. కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, ఇన్‌చార్జిలు, అధ్యక్షులు, అనుబంధ విభాగాల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యాత్మక గ్రామాల్లో పోలీసు కవాతు



రెంటచింతల మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన రెంటచింతలలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రజలకు భద్రత కల్పించేందుకు కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లా పోలీసులు గురువారం కూడా మూడు పోలీస్ సబ్ డివిజన్ల పరిధిలో కవాతు నిర్వహించారు. రెంటచింతల మండలం పరిధిలోని సమస్యాత్మక గ్రామాలు తుమ్మూరు కోట, మంచికల్లు , మిట్టగుడిపాడు, రెంటాల గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించి ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంచికల్లు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గురజాల డిఎస్పి పల్లపురాజు, కారంపూడి సిఐ చిన్న మల్లయ్య మాట్లాడుతూ ఎవరైనా అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలానే ఎన్నికల సమయంలో ఎటువంటి కేసులు నమోదైనా ఆ కేసులు జీవితాంతం వెంటాడుతూనే ఉంటాయని బంగారు భవిష్యత్తు కలిగిన యువ కులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా ఉండాలని.. రానున్న కాలంలో మంచి ఉద్యోగాలు సంపాదించుకునేలా ఉన్నతమైన భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెంటచింతల ఎస్సై కె.వి నారాయణరెడ్డి, ఏఎస్ఐ హనుమంతరావు, కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభని గుర్తించడమే ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ లక్ష్యం



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాల, కళాశాల విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వారిని గొప్ప వారీగా చేయడమే లక్ష్యంగా ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ పనిచేస్తుందని ఇంపాక్ట్ ట్రైనర్ తాళ్ల ఆదినారాయణ అన్నారు. ట్రైన్ ద ట్రైనర్ వర్క్ షాప్ 138 వ బ్యాచ్ ని మాచర్లలో విజయవంతం చేశామని, అటెండెన్స్ మరియు అసైన్మెంట్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన, వారికి ప్రశంసా పత్రాలను అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ట్రైనర్ తాళ్ల ఆదినారాయణ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఎన్నో విషయాలను తెలుసుకోవడం, నేర్చుకోవడం జరుగుతుందని, అలాగే తాను తెలుసుకున్న నేర్చుకున్న విషయాలను ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులకు చదువులో ఉత్తమ ప్రతిభ కనభరిచేటట్లు, వారు మానసికంగా ఒత్తిడికీ లోను కాకుండా చదువులో అభివృద్ధి చెందేటట్లు వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారు భవిష్యత్తులో ఏది సాధించాలనుకుంటున్నరో దానిపై అవగాహన కల్పించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దేందుకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ద్వారా తమ వంతు కృషి చేస్తానని తాళ్ల ఆదినారాయణ తెలిపారు

# 26 27వ వార్డులలో పిన్నెల్లి రమ ప్రచారం



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: మాచర్ల పట్టణం 26 27వ వార్డులలో ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి పిన్నెల్లి రమా పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి గురువారం ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రతి ఇంటికి వెల్లి సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం అభివృద్ధిని వివరించారు. సంక్షేమం అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రజలకు తెలియజేశారు. అలానే నియోజకవర్గం అభివృద్ధి కొనసాగింపు కోసం పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన కార్యదర్శి బోయ రఘురామిరెడ్డి, సీనియర్ నాయకులు మరుమాముల శ్రీనివాసశర్మ, దస్తగిరి, ఎర్రబోతుల శ్రీనివాసరావు, చౌడేశ్వరి, కళ్యాణి తదితరులు ఉన్నారు.

# కోట నెమలిపురి లో అంబటి మౌనిక ప్రచారం



రాజుపాలెం మేజర్ న్యూస్: పారదర్శకంగా సంక్షేమాన్ని అందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్ఫూర్తితో నియోజకవర్గంలో.. రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు ప్రశాంతమైన పరిపాలన అందించారని అంబటి రాంబాబు తనియురాలు డాక్టర్. మౌనిక పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని కోట నెమలిపురి గ్రామంలో జడ్పి టిసి సభ్యురాలు దొంతి రెడ్డి సునీత రెడ్డితో కలిసి ప్రచారంలో పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందిస్తూ రాను న్న ఎన్నికల్లో సత్తెనపల్లిలో అంబటి రాంబాబును, పార్లమెంటుకు అనిల్ కుమార్ రెడ్డికి ఓటు వేసి గెలిపిం చాలని అభ్యర్థించారు. గత ఐదేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం అర్హత ఉన్న ప్రతి ఇంటికి అందించిన సంక్షేమ పథకాలను కొనసాగించుకోవాలంటే పేదల పక్షపాతి జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ గెలిపించుకోవాలని వివరిస్తున్నారు. ఈ సందర్భంగా మౌనికకు స్థానికుల నుంచి విశేష ఆదరణ లభించింది. ప్రతి ఇంటి వద్ద హారతులు ఇచ్చి మా మంత్రి గారి అమ్మాయి అంటూ ఆప్యాయంగా పలకరిస్తున్నారు. స్థానిక ప్రార్థనా మందిరాల్లో తీసుకెళ్లి అంబటి రాంబాబు గెలవాలని స్థానికులు ప్రార్థనలు చేయిస్తున్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు , ప్రజాప్రతినిధులు , వైఎస్ఆర్సిపి అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు ఉన్నారు

# తగు జాగ్రత్తలు పాటించటం ద్వారా అగ్ని ప్రమాదాలను అరికట్టవచ్చు



పొన్నూరు మేజర్ న్యూస్ : తగు ముందు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా అగ్ని ప్రమాదాల నుండి కాపాడుకోవచ్చని అగ్నిమాపక శాఖ కేంద్రాధికారి కె . ప్రసాద రావు పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ఐదో రోజు గురువారం విశాఖ హిందూస్తాన్ పెట్రోల్ బంక్, పొన్నూరు జి బి సి రోడ్ నందు, కరపత్రములను పంచి, ప్రమాదాలపై తగు సూచనలు ఇచ్చి , వారికి డెమో చేసి చూపించి, వారి చేత కూడా డెమో చేయించడమైనది. అనంతరం పొన్నూరు భారత్ గ్యాస్ గూడెం నందు ఓనర్ అలాగే డెలివరీ స్టాఫ్ కి మరియు కస్టమర్ లకు సూచనలు ఇచ్చి, డెమో చూపించి వారి చేత కూడా డెమో చెపించడమైనది. ఈ అవగాహన సదస్సు నందు కేంద్రాధికారి కె . ప్రసాద రావు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# పెదకూరపాడు నియోజకవర్గంలో జనసేన ఖాళీ



పెదకూరపాడు మేజర్ న్యూస్: గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి, అందిన సంక్షేమాన్ని చూసి ఒక్కసారి తనకు ఓటు వేస్తే.. ఐదేళ్లు ప్రజల కోసం పనిచేస్తానని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. క్రోసూరు మండలం బయ్యవరంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో జనసేన పార్టీకి సంబంధించిన 50 కుటుంబాల వారు..ఆ పార్టీని వీడి వైఎస్సార్సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు స్వయంగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ.. బయ్యవరం గ్రామంలో గతంలో జరిగిన అభివృద్ధికి, ఈ ఐదేళ్లలో జరిగిన అభివృద్ధికి తేడా చూడాలని కోరారు. కులం, మతం, పార్టీలు చూడకుండా అందరికీ అభివృద్ధితో పాటు సంక్షేమం అందించానన్నారు. 2019లో బయ్యరంలో తనకు మంచి మెజారిటీ వచ్చిందని.. ఈసారి కూడా అంతకంటే ఎక్కువ మెజారిటీ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తనను నమ్మి గెలిపిస్తే బయ్యవరం అభివృద్ధికి అవసరమైన అన్ని పనులు చేస్తానని హామీ ఇచ్చారు. బయ్యవరం అభివృద్ధిలో తన మార్కు చూపిస్తానన్నారు. ఎన్నికల వరకు తన కోసం నిజాయితీగా పనిచేస్తే.. ఆ తర్వాత ఐదేళ్లు తాను నిజాయితీగా ప్రజల కోసం పనిచేస్తానని చెప్పారు. వైఎస్సార్సీపీలో చేరిన వారిలో తోట చిన అక్కయ్య, శిరసాని గోపయ్య, కడియం ఆంజనేయులు, కడియం సంజీవరావు, శిరసాని చినమల్లయ్య, బుర్రి వెంకట్రావు, కొసనం శ్రీనివాసరావు, తోట శ్రీనివాసరావు, తోట నరసింహారావు, కంబాల చంద్రయ్య, కటికోల సూర్యనారాయణ, పూజల నాగేశ్వరరావు, శిరసాని వెంకటేశ్వర్లు, కోయా తిరుపతిరావు, తులం అనిల్, నిమ్మల కోటేశ్వరరావు, కంబాల శివనాగేశ్వరరావు, పగడాల కొండయ్య, తోట దత్తాంజనేయులు, వాసా నరేంద్ర, సిద్ధి దుర్గారావు, శిరసాని గోవిందు, మేడిశెట్టి పుల్లయ్య, చందు శేషయ్య, చందు పాములయ్య, కంబాల పెద్ద ఆదియ్య, కడియం నాగేశ్వరరావు (నారయ్య), కొఠారు కోటేశ్వరరావు (రోశయ్య) తదితరులున్నారు.

## ఘనంగా బ్రహ్మారెడ్డి జన్మదిన వేడుకలు



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి జన్మదిన వేడుకలు గురువారం పట్టణంలో ఘనంగా జరిగాయి. పల్నాడు జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు కంభంపాటి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బ్రహ్మారెడ్డికి గజమాలతో స్వాగతం పలికి కేక్ కట్ చేశారు. తన జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బ్రహ్మారెడ్డి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే అభ్యరి జూలకంటి జన్మదిన వేడుకలు



రెంటచింతల మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన మిట్టగుడుపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జూల కంటి నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ బ్రహ్మారెడ్డి పుట్టిన రోజు వేడుకలకు వచ్చిన ప్రజలకు, నాయకులకు రుణపడి ఉంటానన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జలకంటి బ్రహ్మారెడ్డి అధిక మెజార్టీతో గెలిపించా లని కోరారు, నారా చంద్రబాబు నాయుడు నీ ముఖ్యమంత్రి చేయాలన్నారు. కేక్ కట్ చేసి కార్యకర్తల అభిమానులకు పంచిపెట్టారు, అనంతరం పేదవారికి దుప్పట్ల పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో మర్రి రాజ్ కుమార్, దండే శివయ్య, నీలంమల్లయ్య, బోడపాటి రామకృష్ణ, సిద్దయ్య, గొంటు సుమంత్ రెడ్డి, గొంటు రవికిరణ్ రెడ్డి, పల్లెర్ల లక్ష్మారెడ్డి, కాయితీ రవి కృష్ణారెడ్డి, షేక్ బుజ్జి, మారాసు శీను, అప్పయ్య, ఓరుగంటి ఇన్నారెడ్డి, మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు "ప్రత్యేక ఏర్పాట్లు"




వినుకొండ మేజర్ న్యూస్: మండలంలోని ఉపాది హామీ పథకం నందు ఉపాది కూలీలు పని ప్రదేశంలో వసతులు ఏర్పాటు చేయు విషయమై జిల్లా కలెక్టర్ మరియు ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాలు ప్రకారం పని ప్రదేశంలో వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు ఉపాధి హామీ పథకం ఏపివో కట్టా నాగేశ్వరావు తెలిపారు. పని ప్రదేశంలో కూలీలకు షెడ్ ద్వారా నీడ ఏర్పాటు చేయుటమైనదని, త్రాగటానికి మంచినీరు వాటర్ బబుల్స్ ఏర్పాటు, మెడికిల్ కిట్ మందులు అందు బాటులో ఉంచటం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఎండలు ఎక్కువ ఉండటం వల్ల పని ప్రదేశంలో మెడికిల్ కిట్ తో పాటు ఓ ఆర్ ఎస్ ప్యాకేట్స్ ఏర్పాటు కూలీలకు అందుబాటులో ఉంచటం జరిగినదని తెలిపారు. మండలంలో 5000 మంది కూలీలు పని చేస్తున్నారని, పని ప్రదేశంలో వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని కట్టా నాగేశ్వరరావు వివరించారు.

## పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన కొమ్మాలపాటి శ్రీధర్



పెదకూరపాడు మేజర్ న్యూస్: పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా గురువారం కొమ్మలపాడు శ్రీధర్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనాపై నమ్మకం తో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా ఎంపిక చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కి, రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు కి, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కి హృదయపూర్వక ధన్యవా దములు తెలియజేశారు.పల్నాడు జిల్లాలో ఏడు అసెంబ్లీ, నరసరావుపేట పార్లమెంట్ నియోజక వర్గాల గెలుపు కోసం కృషి చేస్తాం అన్నారు. రాష్ట్రంలో వైసీపీ రాక్షస పాలనను తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధమైయ్యారని, ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజల్లో ఎప్పుడూ లేని చైతన్యం ఇప్పుడు వచ్చింది అన్నారు.పారుషాల గడ్డ పల్నాడుపై టీడీపీ జెండా ఎగురవేస్తాం అని తెలిపారు. అదేవిధంగా నాపై అభిమానంతో శుభాకాంక్షలు తెలియజేసిన పల్నాడు జిల్లా నాయ కులకు కార్యకర్తలకు ప్రజలందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలియ జేస్తున్నానన్నారు.

## వైఎస్సార్సీపీలో చేరిన దొడ్లేరు ముస్లిం సోదరులు



పెదకూరపాడు మేజర్ న్యూస్: ెప ద ్ క ్ ూ ర ్ ప ా డ ్ ు నియోజకవర్గం వైఎస్సార్సీపీకి ముస్లిం మైనారిటీల మద్దతు రోజురోజుకూ పెరుగుతోంది. క్రోసూరు మండలం దొడ్లేరుకు చెందిన టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్సీపీలో చేరారు. ఎమ్మె ల్యే నంబూరు శంకరరావు స్వయంగా కండువాలుకప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. వైఎస్సార్సీపీలో చేరిన వారిలో షేక్ ఏనుగుపాలెం సైదా, షేక్ నాగూర్ బాషా, సయ్యద్ మస్తాన్ వలి, సయ్యద్ జాన్, పిన్నెల్లి మహబూబ్ సుభాని, షేక్ మస్తాన్ వలి, షేక్ నరవాడ చిన్న నాగుల్ మీరా, బిస్మిల్లా షేక్, సయ్యద్ మస్తాన్ వలి, షేక్ మహబూబ్ మెహరాజ్ తదితరులున్నారు.

## ద్విచక్ర వాహన యాత్ర అద్భుతవిజయం



సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల సన్నద్దానికి అశేష సైన్యం అంబటి వెన్నంటే నిలిచింది. ఊహించని రీతిలో ద్విచక్ర వాహన యాత్ర విజయవంతమైంది .అంబటి గత ఐదు ఏళ్ల ధర్మబద్ధ పరిపాలనకు నిదర్శనంగా నిలిచింది. ఈనెల 24వ తేదీన రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు సత్తెనపల్లి వైఎస్సార్సీపీ అభ్యర్థిగా నామినేషన్ ను దాఖలు చేయనున్నారు. దీన్ని పురస్కరించుకుని నియోజకవ ర్గానికి ఈ సమాచారం చేరవేసేందుకు ఆయన బుల్లెట్ పై పర్యటిస్తూ నివాసం వద్ద నుంచి రాజుపాలెం, కొండమోడు, నకరికల్లు, చీమలమర్రి, ములకలూరు, గోళ్ళపాడు , ఇరుకుపాలెం గ్రామాల మీదుగా పట్టణానికి చేరుకునే విధంగా ప్రణాళిక బద్ధంగా ర్యాలీ నిర్వహించారు. సుమారు 76 కిలోమీటర్ల మేర సాగిన ద్విచక్ర వాహన యాత్ర కు అంబటి సైతం ఊహించని రీతిలో విశేష స్పందన లభించింది. 6 వేల ద్విచక్ర వాహనాలతో ఆయన ను వైస్సా సిపి శ్రేణులు అనుసరించారు. గ్రామ గ్రామాన మహిళలు హారతులు పట్టి ఆయనకు స్వాగతం పలికారు. నాయకులు గ్రామాలలో మంచినీరు ,అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లా డుతూ ఈనెల 24వ తేదీన వైఎస్ఆర్ సిపి నియోజకవర్గ అభ్యర్థిగా మూడోసారి నామినేషన్ దాఖలు చేయనున్నానని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామా లలో నాయకులకు పిలుపునిచ్చారు. ద్విచక్ర వాహన యాత్ర ప్రతి గ్రామంలోనూ నిలిపి నాయకులను చైతన్యపరిచి నామినేషన్ కార్యక్రమం గురించి వివరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇటీవల సత్తెనపల్లి నియోజక వర్గంలో రోడ్ షో నిర్వహించిన తర్వాత మళ్లీ ఈరోజు ఎంత భారీ కార్యక్రమం విజయవంత కాలం పార్టీకి స్ఫూర్తినిచ్చే అంశం అన్నారు ప్రజల ఆదరణ మెరుగుపడిందని దీన్ని బట్టి అర్థమవుతుందని వివరించారు.

## గత మెజారిటీకి ఒక్క ఓటు తగ్గినా.. నాది నైతిక పరాజయమే




సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ : 2019 ఎన్నికల్లో నియోజకవర్గంలో 20,876 ఓట్ల మెజారిటీతో గెలుపొందాను. ఈసారి ఈ మెజార్టీ కన్నా ఒక్క ఓటు తగ్గినా నాది నైతిక పరాజయం గానే భావిస్తానని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యు లు అంబటి రాంబాబు పేర్కొన్నారు. ఈనెల 24వ తేదీన ఆయన వైఎస్ఆర్ సిపి నియోజకవర్గ అభ్యర్థిగా మూడోసారి నామినేషన్ దాఖలు చేయను న్నారు. దీన్ని పురస్కరించుకొని ఈ సమాచారాన్ని నియోజకవర్గానికి చేరవేసేందుకు ఆయన నియోజకవర్గ ద్విచక్ర వాహన సన్నద్ధ యాత్రను నిర్వహించారు. సత్తెనపల్లి, రాజుపాలెం, నకరికల్లు, చీమలమర్రి, గోళ్ళపాడు, ఇరుకుపాలెం గ్రామాల మీదుగా సత్తెనపల్లి చేరుకు న్నారు. అనంతరం ఆయన కార్యాలయంలో పాత్రికేయు లతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ ఈ నెలలో నియో జకవర్గంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం రోడ్ షో నిర్వహించిన తర్వాత మా కాన్ఫడెన్స్ లెవెల్ పెరిగిందన్నారు . ఆరోజు జన సునామీ కనిపించిందన్నారు. ఆ విశ్వాసంతోనే ఈనెల 24వ తేదీన నిర్వహించనున్న నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయమని నాయకులకు పిలుపునిచ్చేందుకు నియోజకవర్గస్థాయి బైక్ ర్యాలీని నిర్వహించామన్నారు. దీనికి నేను ఊహిం చని రీతిలో విశేష జన స్పందన లభించిందన్నారు. స్వచ్ఛందంగా కార్యకర్తలు వారి ద్విచక్ర వాహనా లతో మా వెన్నంటి నిలిచి, అండగా నిలబడటం స్ఫూర్తిదాయకమన్నారు. నియోజకవర్గంలో అధికా రం కోసం ,అవసరాల కోసం పార్టీలు మారిన వారికి ...పార్టీని నమ్ముకున్న వారికి మధ్య జరుగు తున్న బ్యాలెట్ పోరు ఇది అన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో నాపైన ,నర్సారావుపేట పార్లమెంటులో అనిల్ కుమార్ యాదవుల పైన పోటీ చేస్తున్న వారు ఎవరో మీకు తెలుసన్నారు. విశ్వాస పాత్రులను గెలిపించి, విశ్వాస ఘాతకులను ఓడించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. కూటమిగా ఏర్పడి వస్తున్న ప్రతిపక్ష పార్టీలకు జగన్ సింగిల్గానే వచ్చి 175 నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నారన్నారు. ఒక ఛానల్లో ఇంటర్వ్యూలో నేను మాట్లాడిన మాటలను ప్రతిపక్ష నాయకులు వక్రీకరిస్తున్నారని మండిప డ్డారు. రానున్న ఎన్నికలకు ఈ ఐదేళ్ల నియోజ వర్గంలో నా పరిపాలనకు రెఫరండంగా భావిస్తు న్నానని అంబటి స్పష్టం చేశారు. ఈరోజు ర్యాలీని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పాత్రికేయ సమావే శంలో పల్నాడు జిల్లా మహిళా నాయకురాలు డాక్టర్ గీతా హాసంతి, పూర్వ గ్రంథాలయాల చైర్మన్ చిట్టా విజయభాస్కర్ రెడ్డి , పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు వైఎస్ఆర్సిపి అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులున్నారు

# జై భీమ్ రావు భారత్ పార్టీ మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన జడ శ్రావణ్ కుమార్



మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : జై భీమ్ రావు భారత్ పార్టీ మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న జై భీమ్ రావు భారత్ పార్టీ అధినేత జడ శ్రావణ్ కుమార్ గురువారం మంగళగిరి రిటర్నింగ్ ఆఫీస్ లో నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా సీతానగరం ప్రకాశం బ్యారేజీ వద్ద నుండి భారీ ర్యాలీతో 100 కార్లు,300 బైక్ లతోభారీ ర్యాలీ నిర్వహించారు.కోలాహలంగా జడ శ్రావణ్ కుమార్ నామినేషన్ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా జడ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మంగళగిరి ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వండని కోరారు. అవినీతి రహిత పాలన అందిస్తానని దళితులు,బడుగు బలహీన వర్గాలు కోసం కృషి చేస్తానన్నారు..రాజకీయ అనుభవం లేని లావణ్య ఒకవైపు... .రాజ్యాంగం తెలిసిన జడ శ్రావణ్ ఒకవైపు ఉన్నారని మంగళగిరి ప్రజలు ఒక్కసారి ఆలోచించి ఓటు వేయాలని కోరారు.జగన్ దుర్మార్గపు పాలనపై గత ఐదేళ్లుగా రాజీలేని పోరాటం చేస్తున్నానని ఎమ్మెల్యేగా ఆర్ కె ఏమి చేసారని చెప్పాలన్నారు. ఎంతో మంది కోసం న్యాయస్థానం లో న్యాయపోరాటం చేశానని ప్రత్యక్షంగా ప్రజలు సేవ చేయాలని పరితపిస్తున్నానని నేను ఉండవల్లిలోనే నివాసం ఉంటున్నానని నియోజావర్గ సమస్యలపై అవగాహన ఉందని తెలిపారు. జై భీమ్ రావు భారత్ పార్టీని ఆశీర్వదించమని మంగళగిరి ఓట్లర్లను కోరుతున్నానని అన్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో మంగళగిరి బడుగు బలహీన వర్గాలు ఉన్నాయిని నేను నా బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటానని అన్నారు.

# మీకు మేలు చేసిన వారిని ఆశీర్వదించండి

సత్తెనపల్లి మేజర్ న్యూస్ : విజ్ఞత కలిగిన ఓటర్లు రానున్న ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలని , మీకు మేలు చేసిన జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు సతీమణి మహిళా నేత, అంబటి విజయలక్ష్మి ఓటర్లను అభ్యర్థించారు. గురువారం పట్టణంలోని 20వ వార్డులో కౌన్సిలర్ కూకట్ల లక్ష్మీ తో కలిసి ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏడాదిలో ప్రతినెల ఏదో ఒక పథకంతో పేద ,బడుగు , బలహీన వర్గాలకు ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి సంక్షేమాన్ని అందించారన్నారు. కరోనా కాలంలోనూ ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వ పథకాలతో జీవనం సాగించారని గుర్తు చేశారు. పట్టణములో అర్హుల అందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేశారని వివరించారు. గతంలో ఏ ప్రభుత్వము ఏ స్థాయిలో పేద వర్గాలకు స్వంతింటి కలను నెరవేర్చిన దాఖలాలు లేవన్నారు. గత ఐదేళ్లుగా అంబటి రాంబాబు నియోజకవర్గంలో సుపరిపాలనను అందించారని మీకందరికీ తెలుసునన్నారు. ఏ వర్గానికి ఇబ్బంది లేకుండా ప్రశాంతమైన



పరిపాలన అందించారన్నారు. నియోజవర్గంలో అంబటి రాంబాబుకు, నరసరావుపేట పార్లమెంట్ పరిధిలో పోటీ చేస్తున్న ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ కు, మీ అమూల్యమైన రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకొని సంక్షేమ పరిపాలన కొనసాగించేందుకు మీరందరూ సహకరించాలన్నారు. ఆమెతోపాటు మున్సిపల్ చైర్ పర్సన్ చర్లచర్ల లక్ష్మీ తులసి , పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గీతా హసంతి, ఇతర కౌన్సిలర్లు , ప్రజాప్రతినిధులుబ్, వైయస్సార్సీపి అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులున్నారు.

# పొన్నూరు నియోజకవర్గ అభివృద్ధి జరగాలంటే కూటమి అభ్యర్థిని గెలిపించాలి



పెదకాకాని మేజర్ న్యూస్: జగన్ మోహన్ రెడ్డి వైసిపి అక్రమ కేసులు అరెస్టులతో బెదిరించినా ప్రజల పక్షాన నిలబడి వైసిపి దుర్మార్గాలపై పోరాడిన ధూళిపాళ్ల నరేంద్ర ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కొర్రపాటి సురేష్ పేర్కొన్నారు పొన్నూరు మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రని గురువారం సురేష్ ప్రత్యేకంగా కలిసి శాలువా పుష్పగుచ్చంతో అభినందనలు తెలిపారు. 5 ఏళ్ళుగా జగన్ మోహన్ రెడ్డి అరాచక పాలనపై ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు కాపులపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలు దమనకాండలపై ప్రశ్నిస్తూ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల కోసం కార్పోరేషన్‌ల నిధులు సబ్సిడీ రుణాలు కోసం రాజధాని అమరావతి అభివృద్ధి కోసం పేదల పక్షాన పోరాటం చేస్తున్న ప్రజానాయకుడు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అని పేర్కొన్నారు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ని మే 13 న జరగబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తు పై ఓటు వేసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు కాపులు అందరూ అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని కొర్రపాటి సురేష్ తెలిపారు.

# కూటమి ప్రభుత్వంలో మళ్లీ ఇసుక ఉచితం

చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : ఎన్నికల అనంతరం రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం రాగానే మళ్లీ ఉచిత ఇసుక విధానం తీసుకుని వస్తామని, నిర్మాణ రంగానికి చేయూతనిస్తామని స్పష్టం చేశారు మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. విస్తారంగా లభించే సహజ వనరు అయిన ఇసుకను బంగారం కంటే ఖరీదుగా మార్చిన జగన్‌రెడ్డి శాండ్ మాఫియాకు త్వరలోనే అంత పలకబోతున్నామన్నా రు ప్రత్తిపాటి. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో తీరప్రాంత ప్రజలకు పూర్తి ఉచితంగా, కాస్త దూరంగా ఉన్నవారికి రూ.1000కే ట్రాక్టర్ ట్రక్కు ఇసుక దొరికిన పరిస్థితి నుంచి ఇవాళ ట్రక్కుకు రూ. 5వేలు పెట్టిన దొర్కకపోవడానికి వైకాపా ఎమ్మెల్యేలు, నేత దోపిడీనే కారణమని విమర్శించారు ప్రత్తిపాటి. చిలకలూరిపేట 34వ వార్డు సాంబశివనగర్, 38వ వార్డు వైఎస్సార్ కాలనీకి చెందిన 40 వైసీపీ కుటుంబాలు ఆ పార్టీని వీడి



తెలుగుదేశం పార్టీలో చేరాయి. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రత్తిపాటి. వారంతా 34వ వార్డు నుంచి పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆయనకు గజమాల వేసి స్వాగతించారు. ద్విచక్ర వాహనం నడిపి తెలుగుదేశం శ్రేణులను ప్రత్తిపాటి ఉత్సాహపరిచారు. అనంతరం మాట్లాడిన ప్రత్తిపాటి జగన్‌రెడ్డి ప్రభుత్వంలో హద్దుఅదుపు లేని ఇసుకదోపిడీ వల్ల పేదల సొంతింటికలలు ఆగిపోవడంతో పాటు నిర్మాణరంగంపై ఆధారపడిన 25లక్షల మంది భవననిర్మాణ కార్మికుల జీవితాలు దుర్భరంగా మారాయన్నారు. అదే సమయంలో వేలాది కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులు ఆగిపోవడం వల్ల నిర్మాణరంగం కోలుకోలేని విధంగా దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రత్తిపాటి. వీటికి పరిష్కారంగానే తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు మళ్లీ ప్రజలందరికీ ఉచితంగానే ఇసుక అందించాలని నిర్ణయం తీసుకున్నారని గుర్తు చేశారు. దాంతోబాటే ఆగిపోయిన అమరావతిని తిరిగి పరుగులు పెట్టించడం, పెట్టబడులు అనుకూల వాతావరణం కల్పించడం ద్వారా నిర్మాణ రంగానికి ఊతం అందించాలనే ఆలోచనలో తమ అధినేత ఉన్నారన్నారు ప్రత్తిపాటి.

# వైఎస్సార్సీపీలో చేరిన పెదకూరపాడు టిడిపి కార్యకర్తలు



పెదకూరపాడు మేజర్ న్యూస్: పెదకూరపాడు మండలం పెదకూరపాడు చెందిన టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్సీపీలో చేరారు.నంబూరు కళ్యాణ్ చక్రవర్తి స్వయంగా కండువాలుకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. వైఎస్సార్సీపీలో చేరిన వారిలో టీడీపీ ముట్లూరి సంజయ్, బుజ్జి బాబు, రాజశేఖర్ తదితరులున్నారు.

# నేడు వై.కె. నాగేశ్వరరావు స్మారక పురస్కార ప్రదానం

గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై సారిపల్లె కొండలరావు సారధ్యంలో యువకళావాహిని ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపకులు వై.కె. నాగేశ్వరరావు తృతీయ వర్ధంతి సందర్భంగా శుక్రవారం వై.కె. నాగేశ్వరరావు స్మారక పురస్కార ప్రదాన సభ జరుగుతుందని సంస్థ అధ్యక్షుడు లంకా లక్ష్మీనారాయణ, కార్యదర్శి వి. మల్లికార్జునరావు తెలిపారు. పురస్కారాలను సుమధుర ప్రదాన కార్యదర్శి భాస్కరశర్మ, ప్రముఖ రంగస్థల నటి, దర్శకురాలు అమృతవర్షిణి, ప్రముఖ రంగస్థల నటుడు, రచయిత, దర్శకుడు చెరుకూరి సాంబశివరావు, ఆలాపన అధ్యక్షుడు కొల్లా వెంకటేశ్వరరావు, ప్రముఖ రంగస్థల నటులు పి. రంగనాయకులకు పురస్కారాలతో సత్కరించనున్నట్లు తెలిపారు. సభానంతరం యంగ్ థియేటర్స్ ఆర్గనైజేషన్ విజయవాడచే ఒన్ ప్లస్ ఒన్ నాటిక ప్రదర్శన ఉంటుందన్నారు.

# ధర్మచక్రం గ్రంథావిష్కరణ




గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై ఢమరుకం లలిత కళాసమితి ఆధ్వర్యంలో గురువారం సాహితీవేత్త చిటిప్రోలు వెంకటరత్నం రచించిన ధర్మచక్రం చారిత్రాత్మక పద్యనాటక పుస్తకావిష్కరణ సభ జరిగింది. సభకు రచయిత గన్నె వాసుదేవరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ సూర్యదేవర రవికుమార్ గ్రంథాన్ని ఆవిష్కరించారు. సాహితీవేత్త డాక్టర్ వెలువోలు నాగరాజ్యలక్ష్మి గ్రంథ సమీక్ష నిర్వహించారు. ప్రముఖ హరికథా భాగవతార్ తుర్లపాటి శంభయాచార్యులు నాటక పద్యాలను శ్రావ్యంగా ఆలపించారు. సభలో సాహితీవేత్తలు డాక్టర్ గుమ్మా సాంబశివరావు, ఆలయ పాలకమండలి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, రంగస్థల నటుడు యం. అర్జునరావు, వి. మల్లికార్జునాచారి తదితరులు పాల్గొని రచయిత చిట్టిప్రోలు వెంకటరత్నంను ఘనంగా సత్కరించారు.

# శాలివాహనుల అభివృద్ధి తెదేపా తొలి సాధ్యం

గుంటూరు, మేజర్ న్యూస్ : కుమ్మరశాలివాహనుల అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి శ్రీమతి గళ్ళ మాధవి తెలిపారు. గురువారం గుంటూరు ఏటి అగ్రహారంలో కుమ్మర శాలివాహనుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. రాజకీయ,ఆర్థిక,సామాజిక రంగాలలో అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యం అని తెల్పారు.గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో రెండు లక్షలరూపాయల సబ్సిడీ లోన్లు, ఆదరణ పనిముట్లు, కమిటీ హాల్ స్థలాలు, తదితర అభివృద్ధి మన కుమ్మర శాలివాహనులు పొందడం జరిగిందని,మనము 2024 లో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని, తిరిగి రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరారు.

## నేడు వైసిపి టిడిపి అభ్యర్థుల నామినేషన్లు: శ్యామ్ ప్రసాద్



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్ : మాచర్ల మాచర్ల అసెంబ్లీకి జరిగే ఎన్నికలకు ప్రధాన పార్టీల అభ్యర్థులైన వైసిపి అభ్యర్థి పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి నామినేషన్లు దాఖలు చేసేందుకు క్రవారం 11 గంటల సమయానికి అనుమతి కోరినట్లు రిటర్నింగ్ అధికారి, పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఆయన తన కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందదన్నారు. ఎవరు ముందు వస్తే వారి నామినేషన్లలను ముందుగా తీసుకునేందుకు అనుమతించటం జరుగుతుందన్నారు. శాంతి భద్రతల దృష్ట్యా ఇరు పార్టీల అభ్యర్థులకు శుక్రవారం ఎలాంటి ర్యాలీలకు అనుమతి ఇవ్వటం లేదన్నారు. ప్రజలు ఈ అంశాన్ని గమనించాలన్నారు. అభ్యర్థులు ఇద్దరు వారితో పాటు మరో నల్గురిని మాత్రమే అనుమతించటం జరుగుతుందన్నారు. తరువాత ఇరు పార్టీల అభ్యర్థులు వేర్వేరు రోజులలో ర్యాలీలకు అనుమతి కోరినట్లు తెలిపారు.

## కొల్లిపరను మింగేస్తున్న ఇసుక మాఫియా



కొల్లిపర,మేజర్ న్యూస్: ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కొల్లిపర మండల కేంద్రంలో గురువారం పర్యటించారు.ఈ కార్యక్రమంలో మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, నియోజకవర్గ అసెంబ్లీ కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా కొల్లిపర శివారు ప్రాంతం నుంచి ప్రారంభమైన ప్రచార యాత్ర అంగరంగ వైభవంగా ముందుకు సాగింది. వీధి వీధినా కొనసాగిన ప్రచార రథానికి స్థానికులు అడుగడుగునా పూల వర్షం కురిపించారు. మహిళలు హారతులు పట్టి నాయకులకు స్వాగతం పలుకగా, అభిమానులు, కార్యకర్తలు పలు కూడళ్ల వద్ద గజమాలలు వేసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పెమ్మసాన్ని చంద్రశేఖర్ మాట్లాడుతూ పట్టిసీమను నిర్వహించే సామర్థ్యం కూడా ఈ ప్రభుత్వానికి లేదని కేంద్ర ప్రభుత్వం సహాయం అందించే డ్రిప్ ఇరిగేషన్ ఈ ప్రాంతంలోను అందుబాటులో ఉందని అయితే డ్రిప్ ఇరిగేషన్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ వాటాను ఈ ప్రభుత్వం అందించలేకపోవడంతో ఆ పథకం కూడా మూలన పడిందన్నారు.ఇసుక మాఫియా జరుగుతుందని ఫిర్యాదులు చేస్తే అలాంటివి ఏమీ జరగడంలేదని మాయమాటలు చెప్పి ఈ నాయకులు తప్పించుకున్నారన్నారు. ఇసుక మాఫియా తవ్విన గోతుల వల్ల కొల్లిపర పరిసర ప్రాంతాల్లోని 38 మంది గడిచిన ఐదేళ్లలో ప్రాణాలు వదిలారని అటు ప్రకృతి పరంగా ఇటు ప్రాణాల పరంగా భారీ నష్టం జరుగుతున్నా ఈ ప్రభుత్వానికి పట్టడం లేదని మన ప్రాంతంలో ఇసుక, మైనింగ్, గ్రావెల్ అన్నీ పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయని ఈ అవినీతి సొమ్మంతా నాయకులే తింటున్నారా లేదా పెద్ద తలలకు అందిస్తున్నారా ప్రజా ధనాన్ని కొందరు అధికారులు, నాయకులు ఇలా దోచుకుంటూ ఉంటే ప్రశ్నించడానికి ఓ పవన్ కళ్యాణ్, ఒక పెమ్మసాని రాకూడదా అని ప్రశ్నించారు. రాజధాని కోసం 33 వేల ఎకరాలను అందించగా అందులో 20వేల ఎకరాలను ఒక ఎకరం మాత్రమే ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులు అందించారని కానీ ఆ భూములన్నీ కేవలం ఒక సామాజిక వర్గమానికి మాత్రమే చెందినవంటూ ఈ ప్రభుత్వం నెపం మోపిందని ఒక వ్యక్తి పై కక్షతో వేలాది,లక్షలాదిమంది ప్రజలకు చెందాల్సిన భూములను,ఆస్తులను,భవనాలను నిర్వీర్యం చేసిందని రాష్ట్రానికి రాజధాని అమరావతికి ఇంత ద్రోహం చేసిన నాయకులను ఇంకా నమ్మాలా వద్దా అని ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రోడ్లు, సంక్షేమ పథకాలు, రైతులకు కావలసిన అవసరాలు తీర్చడంలో పూర్తి సహకారం అందిస్తామని రాష్ట్ర పాలన చేతకాక జగన్ అడ్డదారుల్లో ముందుకు సాగారన్నారు. ప్రశ్నించిన టిడిపి,జనసేన, బిజెపి నాయకులను వేధించారన్నారు.అరెస్టులు చేసి హింసాత్మక ఘటనలకు తెర తీశారని ఇన్నాళ్లు కార్యకర్తలంతా పోరాటం చేశారని ఇంకొక్క నెల గట్టిగా ప్రయత్నిస్తే ఈ రాక్షస పాలనకు చరమ గీతం పావచ్చన్నారు.ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఇల్లు పేరు చెప్పి, పథకాల పేరు చెప్పి ప్రజలను మోసగించి దోచుకున్న ఈ జగన్ ప్రభుత్వాన్ని మీ ఓటు హక్కుతో తరిమికొట్టండన్నారు.టిడిపి,జనసేన, బిజెపి కూటమి బలపరిచిన గుంటూరు ఎంపీ అభ్యర్థి పెమసాని చంద్రశేఖర్, అసెంబ్లీ అభ్యర్థి నాదెండ్ల మనోహర్లకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి విజయం చేకూర్చాలన్నారు.

# మంగళగిరి లో మొదలైన నామినేషన్ల పర్వం





మంగళగిరి,మేజర్ న్యూస్: సాధారణ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కావడంతో నామినేషన్ల స్వీకరణ గురువారం ప్రారంభమైంది.మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి స్థానిక మంగళగిరి- తాడేపల్లి నగర పాలక సంస్థ కార్యాలయంలో నామినేషన్ల దరఖాస్తులను రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ) రాజకుమారి గణియా స్వీకరించారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లు స్వీకరించారు.మంగళగిరి అసెంబ్లీ స్థానానికి సంబంధించి తొలిరోజు పది మంది అభ్యర్థుల నుంచి 14 నామినేషన్లు దాఖలయ్యాయి. నవతరం పార్టీ తరపున రావు సుబ్రహ్మణ్యం రెండు సెట్లు, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ తరపున షేక్ జలీల్, స్వతంత్ర అభ్యర్థి దానబోయిన వెంకట శివాజీ మూడు సెట్లు, భారత చైతన్య యువజన పార్టీ తరపున బోడె రామచంద్ర యాదవ్, స్వతంత్ర అభ్యర్థి బండ్ల బిక్షమయ్య, స్వతంత్ర అభ్యర్థిగా నైనాల లావణ్య, టీడీపీ అభ్యర్థి నారా లోకేష్ తరపున ఎన్డీఏ కూటమి నేతలు నందం అబద్దయ్య ఒక సెట్, వేమూరి మైనర్‌బాబు మరో సెట్, జైభీమ్ రావు భారత పార్టీ తరపున జడ శ్రావణ్‌కుమార్,తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ తరపున జంజనం కోటేశ్వరరావు,స్వతంత్ర అభ్యర్థిగా జంజనం పద్మ నామినేషన్లు దాఖలు చేశారు.

**భారీగా పోలీస్ బందోబస్త్...**

ఎన్నికల్లో మొదటి ఘట్టమైన నామినేషన్ల స్వీకరణ గురువారం ప్రారంభం కావడంతో రిటర్నింగ్ అధికారి కార్యాలయం ఎదుట పోలీసులు భారీ బందోబస్తును నిర్వహించారు.నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ రవికాంత్ ఆధ్వర్యంలో నగర పాలక సంస్థ కార్యాలయానికి వంద మీటర్ల దూరంలో బారికేడ్లను ఏర్పాటు చేశారు. కార్యాల యంకు సమీపంలో బారీ కేడ్లను ఏర్పాటు చేసి రాకపోకలను మళ్లించారు. కార్యాలయం గేటు వద్ద పోలీస్‌లు ప్రత్యేక బందోబస్తును నిర్వహించి నామినేషన్ల వేసే అభ్యర్థులను ప్రతిపాదింధించే ఓటర్లను మాత్రమే కార్యాలయంలోకి అనుమతించారు. నామినేషన్‌ల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసులకు డీఎస్పీ పలు సూచనలు చేశారు. బందోబస్త్‌లో మంగళగిరి పట్టణ,రూరల్ సీఐ లు శ్రీనివాసరావు,వెంకటరావు, తాడేపల్లి సిఐ కల్యాణ రాజు,పెద్దకాకని సిఐ వీరస్వామి, ఆరుగురు ఎస్ఐ లతో పాటు నార్త్ సబ్ డివిజన్ పరిధిలోని సుమారు 170 మంది పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో మళ్లీ ఇసుక ఉచితం





చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : ఎన్నికల అనంతరం రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం రాగానే మళ్లీ ఉచిత ఇసుక విధానం తీసుకుని వస్తామని, నిర్మాణ రంగానికి చేయూతనిస్తామని స్పష్టం చేశారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. విస్తారంగా లభించే సహజ వనరు అయిన ఇసుకను బంగారం కంటే ఖరీదుగా మార్చిన జగన్‌రెడ్డి శాండ్ మాఫియాకు త్వరలోనే అంత పలకబోతున్నామన్నారు ప్రత్తిపాటి. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో తీరప్రాంత ప్రజలకు పూర్తి ఉచితంగా, కాస్త దూరంగా ఉన్నవారికి రూ.1000కే ట్రాక్టర్ ట్రక్కు ఇసుక దొరికిన పరిస్థితి నుంచి ఇవాళ ట్రక్కుకు రూ. 5వేలు పెట్టిన దొర్కకపోవడానికి వైకాపా ఎమ్మెల్యేలు, నేత దోపిడీనే కారణ మని విమర్శించారు ప్రత్తిపాటి. చిలకలూరిపేట 34వ వార్డు సాంబశివనగర్, 38వ వార్డు వైఎస్సార్ కాలనీకి చెందిన 40 వైసీపీ కుటుంబాలు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారం దరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రత్తిపాటి. వారంతా 34వ వార్డు నుంచి పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆయనకు గజమాల వేసి స్వాగతించారు. ద్విచక్ర వాహనం నడిపి తెలుగుదేశం శ్రేణులను ప్రత్తిపాటి ఉత్సాహపరిచారు. అనంతరం మాట్లాడిన ప్రత్తిపాటి జగన్‌రెడ్డి ప్రభుత్వంలో హద్దుఅదుపు లేని ఇసుకదోపిడీ వల్ల పేదల సొంతింటికలలు ఆగిపోవడంతో పాటు నిర్మాణరంగంపై ఆధారపడిన 25లక్షల మంది భవననిర్మాణ కార్మికుల జీవితాలు దుర్భరంగా మారాయన్నారు. అదే



సమయంలో వేలాది కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులు ఆగిపోవడం వల్ల నిర్మాణరంగం కోలుకోలేని విధంగా దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రత్తిపాటి. వీటికి పరిష్కారంగానే తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు మళ్లీ ప్రజలందరికీ ఉచితంగానే ఇసుక అందించాలని నిర్ణయం తీసుకున్నారని గుర్తు చేశారు. దాంతోబాటే ఆగిపోయిన అమరావతిని తిరిగి పరుగులు పెట్టించడం, పెట్టబడులు అనుకూల వాతావరణం కల్పించడం ద్వారా నిర్మాణ రంగానికి ఊతం అందించాలనే ఆలోచనలో తమ అధినేత ఉన్నారన్నారు ప్రత్తిపాటి.

# నష్టపోయిన వ్యాపారులకు అండగా ఉంటాం : మొహమ్మద్ నజీర్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :గురువారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కొల్లి శారద కూరగాయల మార్కెట్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసిర్,జనసేన నగర అధ్యక్షులు, నేరెళ్ల సురేష్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ, మాజీ డిప్యూటీ మేయర్ గౌస్ పాల్గొని మార్కెట్లోని ప్రతి షాపుకు వెళ్లి కరపత్రాలు పంచుతూ వ్యాపారులో మరియు రైతు కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నసీర్ మాట్లాడుతూ వైయస్సార్సీపి ప్రభుత్వంలో వ్యాపారులు రైతు కూలీలు అనేక ఇబ్బందులు పడ్డారని వారిని గత ఐదేళ్లుగా ఈ ప్రభుత్వం పట్టించుకోక గాలికి వదిలేసారన్నారు. గుంటూరు జిల్లాలో అతిపెద్ద హెూల్ సేల్ రైతు మార్కెట్ ఇదే ఈ మార్కెట్ కి గత ఐదేళ్లుగా జరిగిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక రైతు మార్కెట్ ని మరింత అభివృద్ధి చేసి సర్వంస సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్ జ్యోతుల జస్వంత్, కార్పొరేటర్ ఎల్లావుల అశోక్, జాగర్లమూడి శ్రీనివాసరావు,కొల్లి శారద మార్కెట్ ప్రెసిడెంట్ సత్యనారాయణ రావు, వైస్ ప్రెసిడెంట్ సీతారామయ్య, సెక్రెటరీ షరీఫ్, ఎర్రం శెట్టి సూరి,కట్ట గోపి, చెట్టి పెద్ద మస్తాన్, బి.ప్రసాద్, శివశంకర్,శ్రీనునాయిక్‌వై రామారావు, తదితరులు పాల్గొన్నారు.